ఆకాశవాణి హైదరాబాద్ కేంద్రం

జాతీయ వార్తా విభాగం

జాతీయ వార్తలు

తేది: 03.01.2025 సమయం. 07.05 గంటలు

ముఖ్యాంశాలు

1. ప్రధానమంత్రి నరేంద్ర మోదీ ఈరోజు ఢిల్లీలో పలు అభివృద్ధి ప్రాజెక్టులకు ప్రారంభోత్సవాలు, శంకుస్థాపనలు చేస్తారు.

2. రైల్వే మంత్రి అశ్విని వైష్ణవ్ అస్సాంలో ఈరోజు అనేక ప్రాజెక్టులను ప్రారంభించి జాతికి అంకితం చేస్తారు.

3. బీజేపీ – పార్టీ రాష్ట్రాల అధ్యక్షులు, జాతీయ కౌన్సిల్ సభ్యుల ఎన్నిక కోసం ఎన్నికల అధికారులను నియమించింది.

4. సిడ్నీలో జరుగుతున్న బోర్డర్-గవాస్కర్ ట్రోఫీ 5 వది , చివరి క్రికెట్ టెస్ట్ లో భారత్ టాస్ గెలిచి మొదట బ్యాటింగ్ ఎంచుకుంది.

**MORN.PM- DELHI PROJECTS**

ప్రధానమంత్రి నరేంద్ర మోదీ ఈరోజు ఢిల్లీలో పలు అభివృద్ధి ప్రాజెక్టులకు ప్రారంభోత్సవాలు, శంకుస్థాపనలు చే స్తారు. దేశ రాజధానిలోని అశోక్ విహార్‌లో జెజె క్లస్టర్ల నివాసితుల కోసం కొత్తగా నిర్మించిన సుమారు 1700 ఫ్లాట్‌లను ప్రారంభిం చి, అర్హులైన లబ్ధిదారులకు అందజేస్తారు. JJ క్లస్టర్‌ల నివాసితులకు సరైన సౌకర్యాలతో కూడిన మెరుగైన ఆరోగ్యకరమైన జీవన వాతావరణాన్ని అందించడం ఈ ప్రాజెక్ట్ ముఖ్య ఉద్దేశం. నౌరోజీ నగర్‌లో వరల్డ్ ట్రేడ్ సెంటర్, సరోజినీ నగర్‌లో జనరల్ పూల్ రెసిడెన్షియల్ అకామోడేషన్ టైప్- II క్వార్టర్స్ అనే రెండు పట్టణ పునరాభివృద్ధి ప్రాజెక్టులను కూడా మోదీ ప్రారంభిస్తారు. అంతేకాకుండా,

ద్వారకలో దాదాపు 300 కోట్ల రూపాయలతో నిర్మించిన సెంట్రల్ బోర్డ్ ఆఫ్ సెకండరీ ఎడ్యుకేషన్ కార్యాలయ భవన సముధాయాన్ని కూడా ప్రధాన మంత్రి ప్రారంభిస్తారు. ఇందులో కార్యాలయాలు, ఆడిటోరియం, అధునాతన డేటా సెంటర్ , సమగ్ర నీటి నిర్వహణ వ్యవస్థ వంటివి ఉన్నాయి. ఢిల్లీ యూనివర్సిటీలో 600 కోట్ల రూపాయల విలువైన మూడు కొత్త ప్రాజెక్టులకు మోదీ శంకుస్థాపన చే స్తారు. నజఫ్‌గఢ్‌లోని రోషన్‌పురాలో వీర్ సావర్కర్ కళాశాలకు మోదీ శంకుస్థాపన చేస్తారు. తూర్పు ఢిల్లీలోని సూరజ్‌మల్ విహార్‌లోని తూర్పు క్యాంపస్‌లో అకడమిక్ బ్లాక్, ద్వారకలోని వెస్ట్రన్ క్యాంపస్‌లో అకడమిక్ బ్లాక్‌కు ప్రధాన మంత్రి శంకుస్థాపన చేస్తారని ఢిల్లీ యూనివర్సిటీ వైస్ ఛాన్సలర్ ప్రొఫెసర్ యోగేష్ సింగ్ తెలిపారు.

NSD

**VAISHNAW-GUWAHATI VISIT**

కేంద్ర రైల్వే శాఖ మంత్రి అశ్విని వైష్ణవ్ అస్సాంలో ఈరోజు అనేక ప్రాజెక్టులను ప్రారంభించి జాతికి అంకితం చేస్తారు. అసోం గవర్నర్ ఎ ల్ పి ఆచార్య, ముఖ్యమంత్రి హిమంత బిస్వా శర్మతో పాటు ఇతర ప్రముఖులు ఈ కార్యక్రమాల్లో పాల్గొంటారు. కేంద్ర మంత్రి గౌహతి లో గౌహతి-న్యూ లఖింపూర్ శతాబ్ది జన్ ఎక్స్ ప్రెస్, న్యూ బొంగైగావ్-గౌహతి ప్యాసింజర్ రైలు , తిన్సుకియా-నహర్లగన్ ఎక్స్ ప్రెస్ అనే మూడు రైళ్లను జెండా ఊపి ప్రారంభిస్తారు. గౌహతిలో రోడ్డు ఓవర్ బ్రిడ్జిని జాతికి అంకితం చేస్తారు. అలాగే 10 కిలో వాట్ల ఆకాశవాణి కోక్రాఝర్ FM స్టేషన్ ను, నేషనల్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ ఎలక్ట్రానిక్స్ & ఇన్ఫర్మేషన్ టెక్నాలజీని కూడా మంత్రి ప్రారంభిస్తారు. మధ్యాహ్నం మోరిగావ్ జిల్లాలోని టాటా సెమీకండక్టర్ యూనిట్‌ను మంత్రి సందర్శిస్తారు.

NSD

**MORN.PREZ - GOLDEN JUBILEE CELEBRATION**

ఈరోజు బెంగళూరులో జరిగే నిమ్హాన్స్ స్వర్ణోత్సవ వేడుకలకు రాష్ట్రపతి ద్రౌపది ముర్ము ముఖ్య

అతిథిగా హాజరవుతారు. ఈ సందర్భంగా రాష్ట్రపతి కొత్త సైకియాట్రీ బ్లాక్ , సెంట్రల్ లాబొరేటరీ కాంప్లెక్స్ ను, హాస్టల్ భవనాన్ని ప్రారంభిస్తారు. అధునాతన 3T MRI స్కానర్, DSA యంత్రాన్ని దేశానికి అంకితం చేస్తారు. AI తో కూడిన MRI స్కానర్ రోగ నిర్ధారణకు సహాయపడే మెదడు చిత్రాలను అందిస్తుంది. DSA యంత్రం 3D రొటేషనల్ యాంజియోగ్రఫీ ద్వారా మెదడు లో దెబ్బతిన్న భాగాన్ని గుర్తించడంలో సహాయపడుతుంది. తర్వాత , ఉత్తర కర్ణాటకలోని బెలగావిలో అత్యాధునిక క్యాన్సర్ ఆసుపత్రిని కూడా రాష్ట్రపతి ప్రారంభిస్తారు. ఈ కార్యక్రమానికి గవర్నర్ థావర్‌చంద్ గెహ్లాట్ , కేంద్ర మంత్రులు జేపీ నడ్డా , ప్రహ్లాద్ జోషి , ఇతర ఉన్నతాధికారులు హాజరవుతారు.

NSD

**BJP- ELECTION OFFICER**

బీజేపీ – పార్టీ రాష్ట్రాల అధ్యక్షులు , జాతీయ కౌన్సిల్ సభ్యుల ఎన్నిక కోసం ఎన్నికల అధికారులను నియమించింది. ఈ జాబితాలో కేంద్ర మంత్రులు , పార్టీ సీనియర్ నేతలు ఉన్నారు. కేంద్ర మంత్రి భూపేంద్ర యాదవ్‌ను గుజరాత్ ఎన్నికల అధికారిగా నియమించగా , కేంద్ర మంత్రి శివరాజ్ సింగ్ చౌహాన్‌కు కర్ణాటక బాధ్యతలు అప్పగించారు. కేంద్ర మంత్రి పీయూష్ గోయల్‌ను ఉత్తరప్రదేశ్ ఎన్నికల అధికారిగా నియమించారు. కేంద్ర మంత్రి మనోహర్ లాల్‌కు బీహార్, కేంద్ర మంత్రి ధర్మేంద్ర ప్రధాన్ మధ్యప్రదేశ్ ఎన్నికలను పర్యవేక్షిస్తారు . కేంద్ర మంత్రి కిరెన్ రిజిజుకు సిక్కిం బాధ్యతలు అప్పగించారు.

NSD

**MORN. COMMUNICATIONS- KUMBH**

ఉత్తర ప్రదేశ్ లోని ప్రయాగ్ రాజ్ లో జరగనున్న మహా కుంభమేళా ప్రాంతమంతటా కమ్యూనికేషన్ వ్యవస్థ పటిష్టంగా ఉండేలా – టెలి కమ్యూనికేషన్స్ విభాగం విస్తృతమైన ఏర్పాట్లు చేసినట్లు కేంద్ర కమ్యూనికేషన్ల మంత్రిత్వ శాఖ తెలియజేసింది. టెలికాం సర్వీస్ ప్రొవైడర్లు అధునాతన సాంకేతిక పరిజ్ఞానాన్ని ఉపయోగించాలని , ప్రపంచంలోని అతిపెద్ద మతపరమైన ఈ మేళాకు భారీ సంఖ్యలో హాజరయ్యే ప్రజలకు నెట్‌వర్క్ సంక్రమంగా అందేలా

చూడాలని మంత్రిత్వ శాఖ ఆదేశించింది. ఇందులో భాగంగా ప్రయాగ్‌రాజ్ నగరం అంతటా 126 కిలోమీటర్ల మేర ఆప్టికల్ ఫైబర్ వే శారు. అదనంగా , 328 కొత్త టవర్లు , మాస్ట్‌లు ఏర్పాటు చేశారు. ఒక్క మేళా ప్రాంతంలో నే హై-స్పీడ్, సరైన నెట్‌వర్క్ కవరేజీని అందించడానికి 192 కిలోమీటర్ల ఆప్టికల్ ఫైబర్‌ను ఏర్పాటు చేశారు. రైల్వే స్టేషన్లు , బస్ స్టేషన్లు, విమానాశ్రయాలు వంటి ప్రధాన రవాణా కేంద్రాలు , అలాగే బస చేసే ప్రాంతాలు, పార్కింగ్ స్థలాలు, ప్రయాగ్‌రాజ్ లోపలికి, వెలుపలికి వెళ్లే హైవేలతో సహా కీలకమైన బహిరంగ ప్రదేశాలలో కూడా టెలికాం సేవలు అందిస్తున్నారు.

NSD

**UDYAN UTSAV-RASHTRAPATI NILAYAM**

హైదరాబాద్ శివార్లలోని బొలారంలోని రాష్ట్రపతి నిలయంలో నిన్న ప్రారంభమైన ఉద్యాన ఉత్సవ్-2025 ను ఆరు వేల మందికి పైగా సందర్శించారు. ఢిల్లీలోని రాష్ట్రపతి భవన్‌లో గల అమృత్ ఉద్యానవనం తరహాలో - బొలారంలోని రాష్ట్రపతి నిలయంలో 12 రోజుల ఉద్యాన ఉత్సవ్ ను నిర్వహిస్తున్నారు. వ్యవసాయ, రైతు సంక్షేమ మంత్రిత్వ శాఖ సంయుక్త కార్యదర్శి శామ్యూల్ ప్రవీణ్‌కుమార్ నిన్న సాయంత్రం విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ ... తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ రెండు రాష్ట్రాల ఉద్యానవన శాఖ , ఐసీఏఆర్‌తో పాటు కమ్యూనిటీ ఆర్గనైజేషన్స్ ఎన్‌జీవోలు కలిపి దాదాపు 50 స్టాల్స్ ను ఏర్పాటు చేసినట్లు తెలిపారు. ప్రగతిశీల రైతు సురేష్ స్టాళ్లను లాంఛనంగా ప్రారంభించారు. ఉద్యాన ఉత్సవ్‌లో భాగంగా వివిధ పంటలకు సంబంధించి వర్క్ షాప్‌లు, సహజ వ్యవసాయ సుస్థిర ఉద్యాన పద్ధతుల డెమోలను కూడా ఏర్పాటు చేసినట్లు తెలిపారు. 12 రోజుల పాటు జరిగే ఈ ఉత్సవాల్లో జీవవైవిధ్యం, పర్యావరణ సమతుల్యతలో ఉద్యానవనాల పాత్రపై అవగాహన కల్పిస్తామని శామ్యూల్ ప్రవీణ్ కుమార్ తెలిపారు. రాష్ట్రపతి భవన్ ప్రజా సంబంధాల అధికారి కుమార్ సమరేష్ మాట్లాడుతూ... ఉద్యాన ఉత్సవ్‌లో మొట్టమొదటిసారిగా మొక్కల ప్రేమికులు, పిల్లల కోసం అనేక కార్యక్రమాలు ఉంటాయని తెలిపారు.

NSD

**REV. CRICKET - BGT TEST**

సిడ్నీలో జరుగుతున్న బోర్డర్-గవాస్కర్ ట్రోఫీ 5 వది, చివరి క్రికెట్ టెస్ట్‌లో భారత్ టాస్ గెలిచి మొదట బ్యాటింగ్ ఎంచుకుంది. మెల్‌బోర్న్ లో జరిగిన నాల్గవ టెస్టులో , ఆస్ట్రేలియా 184 పరుగుల తేడాతో భారత జట్టుపై విజయం సాధించి , సిరీస్‌లో 2-1 ఆధిక్యంలో నిలిచింది. బోర్డర్-గవాస్కర్ ట్రోఫీపై తన 10 ఏళ్ల పట్టును కాపాడుకోవడమే కాకుండా ప్రపంచ టెస్ట్ ఛాంపియన్‌షిప్ ఫైనల్‌లో స్థానం కోసం భారతజట్టు ఇప్పుడు ఫైనల్ మ్యాచ్‌లో విజయం సాధించాల్సిన అవసరం ఉంది. కడపటి వార్తలు అందే సమయానికి భారత్ 2 వికెట్లు కోల్పోయి 56 పరుగులతో ఆడుతోంది.

NSD

**HOCKEY INDIA LEAGUE**

రూర్కెలాలోని బిర్సా ముండా హాకీ స్టేడియంలో గత రాత్రి జరిగిన హాకీ ఇండియా లీగ్ రెండో మ్యాచ్‌లో యుపి రుద్రాస్ జట్టు 3-0 స్కోర్ తో సూర్మ హాకీ క్లబ్ జట్టును ఓడించింది. ఆరు పాయింట్లతో అగ్రస్థానంలో ఉన్న యూపీ రుద్రాస్‌కు ఇది వరుసగా రెండో విజయం. ఈరోజు ఇదే వేదికపై తమిళనాడు డ్రాగన్ జట్టు, వేదాంత కళింగ లాన్సర్స్ జట్టుతో తలపడుతుంది. మ్యాచ్ రాత్రి 8 గంటల 15 నిమిషాలకు ప్రారంభమవుతుంది.

NSD

**PARAS:MS MP-I 03/01/2025**

**MORN. PM- DELHI PROJECTS (WITH V/C)**

Prime Minister Narendra Modi will inaugurate and lay the foundation stone of multiple development projects in Delhi today. He will inaugurate the around 1700 newly constructed flats for the dwellers of JJ clusters and also hand over keys to eligible beneficiaries in Ashok Vihar, in the national capital. The inauguration of newly constructed flats will mark the completion of the second successful In-Situ Slum Rehabilitation Project by the Delhi Development Authority. The project is aimed at providing the residents of the JJ clusters with a better and healthier living environment equipped with proper amenities and facilities. **A report...**

**V/C Suparna**

***In the city, Prime Minister Modi will inaugurate two urban redevelopment projects- the World Trade Centre at Nauroji Nagar and the General Pool Residential Accommodation (GPRA) Type-II Quarters at Sarojini Nagar. The World Trade Centre has transformed the area by replacing over 600 dilapidated quarters with state-of-the-art commercial towers, offering around 34 lakh square feet of premium commercial space with advanced amenities. The project incorporates green building practices, with provisions such as a zero-discharge concept, solar energy generation and rainwater harvesting systems. The GPRA Quarters includes 28 towers that house over two thousand five hundred residential units, offering modern amenities and efficient use of space. Besides, the Prime Minister will also inaugurate the Central Board of Secondary Education's Integrated Office Complex at Dwarka built at around 300 crore rupees. It includes offices, auditorium, advanced data center, comprehensive water management system among others. Suparna Saikia, Akashvani News, Delhi.***

Prime Minister Modi will also lay the foundation stone of three new projects in Delhi University worth over 600 crore rupees. He will lay the foundation stone of Veer Savarkar College at Roshanpura, Najafgarh. Talking to Akashvani News, Delhi University Vice Chancellor Prof. Yogesh Singh said, the Prime Minister will lay the foundation of an academic block in the Eastern Campus at Surajmal Vihar in East Delhi and an academic block in the Western Campus at Dwarka.

**<><>CB/DIWAKER/0343 HRS**

**PARAS::ANJALI MP-I 03.01.2025**

**MORN.PREZ - GOLDEN JUBILEE CELEBRATION**

President Droupadi Murmu will be the Chief Guest at the commemoration of the Golden Jubilee celebration of NIMHANS in Bengaluru today. To mark the occasion, the President will inaugurate a new Psychiatry block, Central Laboratory complex and hostel building. She will be dedicating to the nation the advanced 3T MRI scanner and DSA machine. The MRI scanner is AI enabled that will provide images of the brain helping early diagnosis. The DSA machine will help detect the magnitude of brain damage through 3D rotational angiography. Later in

the day, the President will also inaugurate a state of the art Cancer hospital in Belagavi in North Karnataka. Governor Thawarchand Gehlot, Union Ministers J P Nadda and Prahlad Joshi and other dignitaries will be present on these occasions.

**<><><>CB/SUDHINDRA/BENGALURU/MAIL/0552 HRS**

**PARAS : AARTI MP-I 03.01.2025**

**UDYAN UTSAV-RASHTRAPATI NILAYAM**

Over six thousand people visited the Udyan Utsav-2025, a flower and horticulture festival, which kicked off yesterday at Rashtrapati Nilayam, Bolarum on the outskirts of Hyderabad. The 12-day Udyan Utsav has been organised at the Rashtrapati Nilayam, Bolarum on the lines of the Amrit Udyan of Rashtrapati Bhavan in Delhi. Udyan Utsav is a unique platform to showcase a wide range of flowers and non-flowering plant displays offering mesmerizing views for nature enthusiasts and horticulture lovers.

Addressing a press conference last evening, Joint Secretary in the Ministry of Agriculture and Farmers Welfare, Samuel Praveen Kumar informed that about 50 stalls have been set up by the department of horticulture of both Telangana and Andhra Pradesh, ICAR besides the community organisations and NGOs. Progressive farmer Suresh has formally inaugurated the stalls. The Joint Secretary said that workshops, demos of natural farming sustainable horticulture practices relating to various crops are also arranged as part of the Udyan Utsav. Samuel Praveen Kumar informed our correspondent that the 12-day festival will create awareness about biodiversity and role of horticulture in ecological balance.

**(Sound Byte- Samuel Hindi)**

Speaking to our correspondent, Rashtrapati Bhavan Public Relations Officer Kumar Samaresh informed that in the first of its kind effort, the Udyan Utsav will have a lot of activities for plant lovers and children.

**(Sound Byte- Kumar Samaresh)**

The entry to the Udyan Utsav 2025 is free but one has to register their visit to the festival, which is open from 10 AM to 8 PM till 13th of this month.

**<><>M. S. LAKSHMI, HYDERABAD, MAIL, 0534 HRS**

**PARAS:MS MP-I 03.01.2025**

**BJP- ELECTION OFFICER**

BJP has appointed election officers for the election of the State presidents and National council members of the party. The list includes the names of Union Ministers and senior party leaders. Union Minister Bhupendra Yadav has been appointed as election officer for Gujarat while Union Minister Shivraj Singh Chauhan has been given the responsibility of Karnataka. Besides, Union Minister Piyush Goyal has been appointed as election officer for Uttar Pradesh, Union Minister Manohar Lal has been tasked with Bihar while Union Minister Dharmendra Pradhan will oversee election in Madhya Pradesh and Union Minister Kiren Rijiju has been given the responsibility of Sikkim.

**<><><>CB/ANAND/0347 HRS**

**PARAS::MS MP-I 03.01.2025**

**VAISHNAW-GUWAHATI VISIT**

Union Minister for Information & Broadcasting, Railways and Electronics & Information Technology, Ashwini Vaishnaw will visit Guwahati today to flag off, dedicate and inaugurate several projects in Assam. Our correspondent reports that Assam Governor L P Acharya, Chief Minister Himanta Biswa Sarma along with other dignitaries will accompany the Union minister.

**(V/C- AMINUL HAQUE JAWADDER)**

***"The Union Minister on his arrival in Guwahati will flag off three trains , Guwahati -New Lakhimpur Jan Shatabdi express, New Bongaigaon-Guwahati passenger train and Tinsukia-Naharlagun Express and dedicate a road over bridge in Guwahati. Mr Vaishnav will inaugurate a 10 KW Akashvani Kokrajhar FM Station virtually from Guwahati. The Minister will also virtually launch the National Institute of Electronics & Information Technology, Guwahati. In the afternoon, the Union Minister will visit the Tata semiconductor unit at Jagiroad in Morigaon district. Later he will also review NF railway projects in Guwahati with senior officials before departing to New Delhi. Aminul Haque Jwadder, Akashvani News Guwahati."***

**<><><>AMINUL, GUWAHATI, MAIL, 0356 HRS**

**PARAS MP-1 03/01/2025**

**MORN. COMMUNICATIONS- KUMBH**

Union Ministry of Communications has announced that, in preparation for

the Maha Kumbh Mela, the Department of Telecommunications has made extensive arrangements to ensure seamless communication across the Mela area and key public spaces in Prayagraj. Telecom service providers have been instructed to deploy advanced technologies and optimize networks to accommodate the expected massive influx of attendees at the world's largest religious gathering. To support this effort, 126 kilometers of optical fiber have been laid throughout Prayagraj city, enhancing the telecom infrastructure backbone. Additionally, 328 new towers and masts have been installed, bolstering network coverage across the urban area. In the Mela area itself, 192 kilometers of optical fiber have been laid to provide high-speed, reliable network coverage. Telecom services are also being optimized at key public spaces, including major transport hubs such as railway stations, bus stations, and airports, as well as holding areas, parking spaces, and highways leading in and out of Prayagraj. To further enhance public safety and convenience, telecom providers have set up 53 help desks across the Mela area. These desks will assist with services such as reporting suspected fraud, and blocking lost or stolen mobile phones. Besides, three disaster management centers have been established in the Mela area to support emergency communications and ensure prompt responses during any crisis situations.
<><> cb/Anand /0420

**PARAS : AARTI MP-II 03.01.2025**
**HOCKEY INDIA LEAGUE**

In the Hockey India League, UP Rudras defeated Soorma Hockey Club 3-0 in their second match at the Birsa Munda Hockey Stadium in Rourkela last night. This is UP Rudras' second successive win in as many matches as they lead the standings with six points. Sudeep Chirmako opened the scoring early in the 2nd minute, firing a powerful half-turn shot. Despite Soorma’s growing possession and multiple penalty corners in the second quarter, the Rudras’ defense, led by Lars Balk and goalkeeper James Mazarelo, held firm. In the third quarter, Jobanpreet Singh doubled the lead at the 38th minute, capitalizing on a pass from Chirmako. Soorma pressed for a goal but struggled to break through the Rudras’ solid defense. In the final quarter, Akashdeep Singh sealed the win with a reverse tomahawk in the 58th minute after a swift counterattack initiated by Hardik Singh. Soorma’s captain, Harmanpreet Singh, came close to scoring a consolation goal but missed his penalty corner attempt. Today,

Tamil Nadu Dragons will take on Vedanta Kalinga Lancers at the same venue. The match will begin at 8:15 PM IST.
**<><><>MAYUR/NET/0537**

**PARAS : AARTI MP-II 03.01.2025**
**REV. CRICKET - BGT TEST**

In Cricket, India were ________ for ________ in their first innings against Australia in the 5th and final Cricket Test of the Border-Gavaskar Trophy in Sydney, when reports last came in. Earlier, India won the toss and decided to bat first. In the fourth Test, hosts Australia secured a 184-run victory over the touring Indian team in Melbourne, taking an unassailable 2-1 lead in the series. Indian team now faces the task of winning the final match, not only to preserve its 10-year hold on the Border-Gavaskar Trophy but also to keep its hopes alive for a spot in the World Test Championship final.
<><><>**MAYUR/CB/BAIG/0517**